# TUJAC స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజేంద్రప్రసాద్



**భారత్ సమాచార్, హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కే.రాజేంద్ర ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు చేస్తున్న సేవలను గుర్తించి టీయూ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను ఎన్నుకున్న TUJAC రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డికి, రాష్ట్ర కమిటీ సభ్యులకు రాజేంద్రప్రసాద్ ధన్యవాదములు తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రతీ ఉద్యమకారునికి 250 గజాల ప్లాటు, రూ.25,000 గౌరవ వేతనం ఇవ్వాలన్నారు.